శ్రీరస్తు.

మానినీమణి.

ఇది

పనప్పాకము - శ్రీనివాసాచార్యులు(బిఏ)గారిచే

రచితమైన పద్యకావ్యము.

శ్రీవైజయంతినుండి తత్పత్త్రికాధిపతుల యనుమతిచేఁ

బునర్ముద్రితమైనది.

చెన్నపురి:

శ్రీవైజయంతిముద్రాశాలలో

ముద్రితము.

1897

వెల ౧ అణా.

శ్రీరస్తు.

మానినీమణి.

ఆ.వె. ఈ నగంబుపైన నెంతయుఁ దెగువనై
నిట్లు నిల్చి బయల నీక్షణంబు
నిలిపి యట్టె చూచి యులుకవు నీ చెలువ యె
వ్వరికి సతియొ యేల పడుదు నోకో? 1

తే.గీ. తన్ను వెన్నాడు చిఱుతలఁ దలిరుబోణి
చూచి కంపించి మగుడఁ దాఁజూచు బయల
నకట! దుఃఖంబు మోమున నలముకొనఁగ;
నిట్టులీబాలురను గాంచి యేల యడలు? 2

క. ఆహా! కొండల నెఱియన్
బాహాటంబుగ నెగడెడు పటుభీకరమౌ
నాహవమును గని తానిటు
రాహువదనగతశశి యన మ్రందెడునోకో? 3

తే.గీ. దీని కిఁక సందియంబేమి? తెల్లనైన
యల్లకేతనంబాకసమందుఁ బవన
చాలితంబుగా నెంతయు సంతసంబు
మోమునఁ జెలంగ నానందమునను జూచు. 4

క. అటుగాకది కన్నులకున్
దలుకునఁ గానఁబడెనియెడఁ దల్లడమొందున్

కుటిలాలక,యదియేలొకొ
కటకట ! యీ సతిమగఁడలకలనన్ గలఁడో ! 5

క. అట్టులె యుండం బోలును;
గట్టులుకన్ వైరిసేనఁ గదనమునందున్
మట్టఁగ వచ్చిన పతికిన్
గట్టఁడు లరు లేమి సేయఁ గడఁగెద రొక్కో. 6

క. అని యెదఁ బొగులుచు నాతని
నని జూడఁ దలంచి పడఁతి యట నిల్చునొకో !
మనసున భయములు నిగుడఁగఁ
దనయుల బాధలఁ గనంగఁ దరుణికి నగునే ! 7

ఉ. తల్లి ! యిదేల మమ్ము నురుదారుణకంటకసంవృతావనిన్
డిల్లపడంగఁ జేసెదవు, డించెదె యక్కటికం బటంచు సం
ఫుల్లముఖాబ్జము ల్వనటఁ బొల్పుల వీడఁగఁ బల్కువారొ నా
నల్లనఁ దల్లిఁ గన్గొనుచు నక్కట! కుందెద రల్ల బాలకుల్. 8

ఆ, వె. చీర కొంగుఁ బట్టి చెలిమిమై నల్లన
లాగుబాలురఁ గని లలన చింత
గూరు నకట! వారి కేరీతిఁ దెలియును
దల్లియెడఁదఁ గలుగు తల్లడంబు. 9

క. అరుల దె పరుగిడువారలు,
కరమును మింటన్ ధ్వజమది కాంతుల నీనున్,
దరుణియు సంతస మెడఁదఁ గ
దొర మందస్మిత మలరఁగఁ దులుతునఁ జూచున్. 10

తే,గీ. “అరులు పాఱిరి, నా ప్రియుఁ డురుజయంబు
నొందె, శ్రీనాథు కరుణచే నొనరె నేఁడె
నాకు మాంగల్యవిభవంబు, నాదుకుట్టి
లకును దమతండ్రి కౌఁగిలి లబ్ధ మయ్యె”. 11

సీ. అని యాసతీమణి మనమునఁ దలపోసె మోదమాననమున మొలక లెత్తఁ
జిన్నికుఱ్ఱలఁ జూచి చెలువాఱుప్రీతిమైఁ గదియంగఁ జేయుచుఁ గౌఁగిలించి
హృదయంబుకరుణచే నెంతయుఁ గరఁగెనో యనఁగన్నుఁగవబాష్పమలముకొనఁగ
గోటఁ గన్నీటిని మీటి పైఁటచెఱంగుచేఁ గన్నులఁ దుడిచి చెలిమి వెలయఁ
జఱియలోఁ దననాథుని జాడ నెఱుఁగ
లేక కన్నులు విచ్చి యాలేమ నల్ల
డలను బరికించి పరికించి కలను విచ్చి
యునికిఁ గన్గొని పతిఁ జేర నున్నయెడను. 12

తే,గీ. కదనరంగంబు విడనాడి పదరి పాఱు
వైరివాహిని నొక్కఁడు భూరిబలుఁడు
పటుతరంబులౌ నారాచపటలి వింటఁ
గూర్చి యేయుచు నవివచ్చెఁ గొండదరికి. 13

క. మిలమిలమను కాంతు లడరఁ
బ్రళయాగ్నిచ్ఛటలఁ బోలి పటుతరతాపం
బలముఁగ దిశలన్ వచ్చెను
లలితాంగిదరికి ములుకులు లాఘవ మొనరన్. 14

ఉ. అక్కట! పుష్పముం దెగడు నందము మార్దవముం జెలంగఁ జెం
పెక్కిన యీ సతీమణికి నేగతి నిక్కటుమార్గణాళిచేఁ

జిక్కక నిల్వఁబోలు నిఁకఁ, జిన్నికుమారులఁ బ్రోచువారు లే
రిక్కడ,వీరిఁ గూల్చునొకొ యీములుకుంగములయ్యొ క్రూరతన్ ! 15

క. అదె యా కాంతామణి ము
ల్కెదఁ దగులం బడమిఁ దూలె; హిమకరనిభమౌ
వదనము తరుణికి వాఁడెను
హృదయమునందలి రుధిరము లెంతయు నుబ్బన్. 16.

క. పైఁటయు నెత్తుటఁ దడియఁగఁ
బాటలగంధికి నరుణిమ పాటిలె, నిసుఁగుల్
గాటపు వంతలఁ బొరయఁగ
మాటలులే కవనిఁ గూలె మానిని యకటా. 17

* * * * *

ఆ,వె. అంత వైరిసేన నఱిముఱి జక్కాడి
పాఱఁదోలి ప్రియను బాలకులను
జూడఁ గోరి శౌర్యశోణితనేత్రుఁడౌ
కండు తనవిడాఱుఁ గాంచ నేగె. 18

ఆ,వె. చెన్నుతఱిఁగి నిలిచియున్నట్టి డేరాను
గాంచి మేరలేని కళవళంబుఁ
జెంది దిగులుపూని కంది నల్గడలను
జూచి యెదుట నొక్కశూరుఁ గాంచి. 19

క. అను నాతఁడు “నాబాలురఁ
గొని నాప్రియ యెచ్చటఁ జనెఁ! గొందల మడరెన్
మనమున,నీకుం దెలిసిన
గొనకొని తెలుపవె!” యనంగఁ గూరిమి నతఁడున్. 20

తే,గీ. పలికె “నల్లదె మాపట్టు పర్వతంబు
మీఁదఁ గనుపట్టె నిప్పుడె మీపడంతి,
కాన నటఁ జూడఁ దగునయ్య గరిత”నంచు,
నంత నామాట విని యాతఁడగముఁ జేరి. 21

క. “ఏలాకో యీనగమున నిటు
బాలురఁ గూడికొని కరము బాధలుపడునో
వాలుంగంటి”యటంచును
జాలిం దూలుచుఁ బిలిచెను “జానా”యనుచున్. 22

తే,గీ. నిసుఁగు లాయెల్గు నాలించి నిలిచి జనకుఁ
జూడ నల్దెసలను గాంచి “యీడ నున్న
వారమయ్య రమ్మ”నుచును బల్కు నులివు
వినుచు నయ్యెడఁ జేరెను వీరవరుఁడు. 23

క. అంతం బాలుర తండ్రిని
జెంతం గని నోటఁ గరముఁ జేర్చుచు “జనకా!
వంతలఁ బొరలుచుఁ దల్లియు
వింతగ నిందె నిదురించె విను”మని పలుకన్. 24

క. జల్లన నాడ లమ్మానిని
నల్లనఁ గని కండ్ల బాష్ప మలమఁగ నెంతే
నుల్లము చెదరఁగ నిలిచెను
మల్లడిగొనుచింత నడలి మందునిపగిదిన్. 25

తే,గీ. అంత నొక్కింత తెలివొంది యవనిఁ గూలి
యున్నకనకాంగి దరిఁ జేరి యుస్సురఘుచు

నెంతయును నెత్తుటను దోఁగి వంతగూర్చు
చెలియ వదనంబుఁ బొడఁగాంచి పలుకు నతఁడు. 26

వ. "చెలియరో! నన్నుఁ గాంచి కడుఁజెల్మిని బల్మఱుఁ గౌఁగిలించి నా యలసటఁ దీర్తువంచు నెద నక్కట! యెన్నితిఁ గాని నిన్ను నీ మలపయి నిట్లు ఖేదమున గ్రమ్నపడి చూచెద నంచు నెన్న, నా నలువ విధించెఁగా యిటులు నానొసటం గడునిర్దయాత్ముఁడై" 27

సీ. శీతాంశుకిరణాళిచేఁ దనచెలువంబుఁ దలఁగిన తమ్మిని బోలుచూనొ యను
వాతాహతిం దూలి భూతలంబున నొఱఁగినతీఁగెఁ బోలిన వనితమేను
నిశితాసికృత్తమై నిగ్గులఁ బాసినచిగురులఁ బురడించు చెలువపెదవు
లతిమత్తసింధురవితతిచే నూడ్వంగఁబడుతూండ్ల సరిపోలు పడఁతి కేలుఁ
గాంచి చింతించి పలవించి కలవరించి
ములుకు నెదఁ జూచి చేఁజాచి తలఁకు దాఁచి
చివ్వనను దూసి మది గాసి చెలఁగ రోసి
బాలురం గాంచి శోకించి పలికె నిట్లు. 28

తే,గీ. "వరద! లోకైకరక్షక! వాసుదేవ!
భక్తజనఖేదపరిహారి! పార్థసచివ!
కరుణ యలరంగ నాదేవిఁ గావవయ్య
గరుడవాహన! శేషాహివరశయాన!" 29

తే,గీ. అనుచు శ్రీనాథుఁ జిత్తంబునందుఁ జేర్చి
పనవ,నోకబాలుఁ డాతనిపజ్జఁ జేరి
"తండ్రి! నిదురించుతల్లిని దగునె లేప
నిట్లు, నిదురవీడిన లేచు నింతయేల!" 30

క. అని పలుకఁగ నింకొక్కం
డనుఁ "దండ్రీ! యిదె కదలెడు నమ్మచరణముల్
కనుమా"యన నాతఁడు వం
తనడఁచి చూడఁగఁ బడంతితనువును గదలెన్. 31

తే.గీ. అంత నవ్వీరవరుఁడు దా ననుఁగుసుతుల
నుడుల నాలించి చింతలఁ గడపఁ దలఁచి
"శ్రీమనోహరు నెదఁ దాల్చి చెలఁగువారి
కకట! చింతలు దొట్టునే యనుచు" నెన్ని. 32

తే.గీ. లేచి పద్మాస్యఁ బరికించి లీల సరసి
రుహముపై నటించు నళినివహమునాఁగ
వదనమును గ్రమ్ముచికురాళిఁ బాణిఁ ద్రోచి
చుంచు దువ్వుచు నిట్లనె మించుకూర్మి. 33

క. "సకియా! కన్నులఁ దెఱచుచు
నిఁక నీ బాలురఁ గను; మెద నెంతయుఁ జింతన్
దుకతుక గ్రాఁగెడు నాకున్
వికసనమిడ వేల యింక వినవేల! చెలీ! 34

ఉ. కన్నులఁ జూడవేల యిటు గాటపు వంతల డిల్లపోవు న
న్నన్నులమిన్న! బాలురిదె యార్తిని గుందెద రింక నైన వా
రి న్నయమారఁగాఁ దిగిచి రెక్కొనుకూరిమిఁ గౌఁగిలింపఁగా
నెన్న విదేల? యీములుకు నేమనఁ జాలుదు నిన్ను నొంచెనే. 35

చ. చెలియరో! నిన్నుఁ గూడి యిఁకఁ జెందఁగ వచ్చు ముదంబటంచు నే
నెలమిఁ దలంచి రానకట! యీ కటుమార్గణఘట్టు నీదు మే

నలయుఁగ పక్షమందుఁ జొఱ నర్మిలి నాకముఁ జేరఁ గోరి యీ
కలఁతల నాకుఁ గూర్చితివె, గాటపు వంతల బాలు రేద్వఁగన్. 36

క. బాలా! నినుఁ బాసి పుడమి
నేలీల నసువులఁ దాల్చి యిఁక మనువాఁడన్!
బాలుర నిన్నుఁ దలంచుచుఁ
మూలఁగ నెట్లోర్తుఁ జూచి తూఁగెడుమదిలోన్! 37

ఉత్సాహ. బాల! వాఁడి యైన ములుకు-వక్షమందుఁ జొచ్చినన్
నీలమేఘవర్ణ వరదు-నెమ్మిఁ దలఁచినావొ! యీ
బాలుర నిటు వీడి యేగ-భావమెట్టు లోర్చెనే!
జాలిఁ గుందుమమ్ము వేగ-సారసాక్షి చూడుమా. 38

ఆ,వె. అనుచు నెడఁదఁ బొగిలి యలమినశోకంబు
వలనఁ బనవి పనవి పద్మదళము
లందుఁ గ్రాలెడు హిమబిందువులను బోలెఁ
గనులఁ గ్రమ్ముబాష్పకణము లురల. 39

తే,గీ. చెలియ మోమునఁ దనమోముఁ జేర్చి హృదయ
మగల వాపోవు నాతనియందు విజయ
సారథి కరుణించె; భళిర! భూరిశోక
కృశితభక్తుల వీడునే కేశవుండు 40

ఉ. చందురుఁ డంబరంబు విడి చయ్యన నేగిన భానుఁ డుప్పరం
బందుఁ జెలంగఁ బద్మములు హారిగతిన్ వికసించులీల నా
సుందరి నేత్రముల్ దెఱచె శూరవరాఢ్యు వరుం గనంగ; నా
మందరధారిఁ జిత్తమున మానక కొల్చిన వంతలుండునే. 41

చ. వరదుని లోకరక్షకు నవార్యసుధీప్రదు నాశ్రితస్తవో
త్కరు నురుశౌర్యరంజితుని గామితదాయి ముకుందు మానిహృ
న్నిరతుని బాపదూరు సితనీరజనేత్రు రమామనోహరున్
నిరతముఁ గొల్చువారి కిల నెవ్వగ దొట్టునె భీతి గల్గునే. 42

తే,గీ. అంత నొకకొన్ని నాళ్లకు నతివ తేలు
కొనియె నావీరుఁ డెంతయుఁ గూర్మి శ్రీశుఁ
గొలువ, బుధుతల మదిలోన గుబ్బటిల్ల
ముదము, లిందిరానాథుఁడు సదయుఁ డగుట. 43

తే,గీ. మానినీమణి యనుకృతి నా నిశాట
గర్వపరిహారియైన శ్రీకాంతు కరుణ
చేత రచియించె నిట్టులు శ్రీనివాస
శర్మ సుకవివరేణ్యుల శరణు చొచ్చి. 44

క. బాలుం డీతఁడు వీనిని
బోలదె లాలింప ననుచు బుధులు ననున్ దా
మోలిన్ బ్రోవరె కరుణన్!
గోలన్ దిట్టఁ దగునొక్కొ కోవిదుల కెటన్! 45.

శ్రీరస్తు.

శివాజి

పనప్పాకము - శ్రీనివాసాచార్యులు (బి-ఏ) గారిచే

రచింపఁబడిన నూతన నాటకము.

వెల ౮ అణాలు.

పండితులయభిప్రాయములు.

ఆంధ్రభాషాసంజీవని పత్రికాధిపతులగు బ్రహ్మశ్రీ కొక్కొండ-వేంకటరత్నము పంతులుగారిట్లు వ్రాయుచున్నారు:—

శివాజి నాటకము—ఇది, శ్రీమచ్చెన్నపురిలో నెలకొనియున్న వైజయంతీ ముద్రాశాలకును, వైజయంతీ నామక మాస పంచికకును, నధ్యక్షులై యున్న బ్ర॥ మ॥ పనప్పాకము-శ్రీనివాసాచార్యులు, బి. ఏ. గారిచే రచితము, ప్రకటితము, మఱి మాకుం బ్రేషితము. ఈగ్రంథంబుం బాగుగ నారసినారము. ఇందు నాందిగం దనరినపద్యరత్నము ప్రస్తుత వస్తు బీజంబుగ ముద్రాలంకార ముద్రితమై బహ్వర్థధ్వనిభాసురంబుగం బరఁగుచుండుటవలన నెన్నిమాఱులు చదివినన్మాకుఁ దనివిదీఱకున్నది. కాన దాని నిటనుదాహరింతుము.

“ ఉ. శ్రీపతియంచు నేర్పు మెయిఁజిత్తమునందలపోయు లేకయా
పాపమతుల్ సుయోధననృపప్రముఖుల్ దను నట్టెఁజూచినన్

గోపముడంచిసర్వగుణగుంభితసన్నుతవిశ్వరూపమున్
దోఁపఁగఁజేసికౌరవులదుర్ణయమాఁపినకృష్ణుఁడోముతన్."

అని యింతరసవంతముగ నీనాటకగ్రంథము నంతయు రచియించిన యేతత్కృతికర్త ప్రౌఢకవి యయ్యును,

"ఆ, వె. కవియొచిఱుతవాఁడుఘననాటకసుముది
తాత్మలీరు, మేమొయల్పులైన
నటులమయ్యలార! నర్మిలిమావగు
తప్పులోర్చికనుఁడుదయదలిర్ప."

అను నీపద్యంబు వ్రాయుటం దలంప,

"శ్లో. క్వసూర్యప్రభవోవంశః క్వచాల్పవిషయామతిః
తితీర్షుందుస్తరంమోహాదుడుపేనాస్మిసాగరమ్."

అను నీకాళిదాసకవీంద్రశ్లోకరత్నము జ్ఞప్తికివచ్చుచున్నది. వర్ధిష్ణువులసచ్చరిత్ర మిట్టిదేకద?

పంచరత్నములు.

తే, గీ. ఖేచరోల్లాసమనుగద్యకృతినొనర్చెఁ
బద్యకృతినిసతీమణిభాసిలఁగను
జేసెనుశివాజినాటకమీసమయము
నందుఁగావించెశ్రీనివాసార్యుఁడౌర.

ఆ, వె కథయొవిరసమరయుఁగడురసాభాసంబు
గాను గానఁబడెడునైననీశి
వాజినాటకముసుబరఁగించెఁబనపాక
శ్రీనివాసకవివరిష్ఠుఁడుగద.

క. ఈసరసుఁడుస్వాఖ్యాగిమ
భాసురవర్ణైక్యకలనఁబట్టియొకో శివా
జీసన్నాటకమొనరిచె
నీసాయారోహణమున నెగడుటనోకో.

ఉ. ఆపదఁజెందియున్నయప్పుడైన స్వజాతిదిధర్మ మేదఁగా
నోపఁడుదాని నేదుకొను నుత్తముఁడంచని తెల్పునుత్తమ
స్త్రీపతిగాఁగ నొక్కనివరించిమఱొక్కనిఁబొందదెందునా
నీపరమార్థముం దెలుపునీకృతిధర్మనిరూపకంబుగా.

క. పచపాకశ్రీనివాసా
స్యనిఁదత్కృతినిన్ శివాజినుసుగుణమున్ శ్రీ
జననితనుమధ్యఁబ్రోచున్
దనువినుతించుటనుబిల్వనాథుఁడుఁబ్రీతిన్.

అని కృతిం బ్రశంసించుచుఁ గృతికర్త నాశీర్వదించుచున్నాము.

శివుఁడర్ధనారీశ్వరుఁడగుటనో, యీశివాజినాటకము వెల యుభయరూపాఁగెను.

బ్రహ్మశ్రీ వావిలాల-వాసుదేవశాస్త్రిలుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఉ. ద్రావిడవిప్రసూతిబహుతత్త్వరతం దెలుఁగుంగ్రహించివి
ద్యావరుఁడైకవీంద్రుఁడయితండ్రికడం గురులొద్దభక్తిమైం
తేవఱలంగస్వాన్వయనృపనీతివిశేషములందికొంచుఁబు
ణ్యావహతీర్థమాడివిబుధాదృతుఁడౌబలెవైజయంతిలో.

క. అద్వైతిగురుండువిశి
ష్టాద్వైతిగురుండుసరిగనానందింపన్
హృద్వీధిశైవవైష్ణవ
పద్వనజములాశ్రయించుప్రతిభలుగంటే!

సీ. జగదీశకృష్ణకృపజగతీసభఁబ్రసవిలువు నేతెంచినీదుతండ్రి
యమన్యాయములు చననన్యాయములఁగొననోదవు నేకలిమిమీచదువుబలిమి
వైజయంతీరేఖ వైజయంతీలేఖఁ జెన్నొసంగెడు నెనీచేతికలము
పత్రితేజ్యులమలంచిప్రతిపూజ్యతలు వెంచి వఖిలు నేమిాగురుపలుకుతగరు
శోధితాంతఃకరణత, వయోఽధికుఁడని
పండితాన్వయమాత్రకబ్రాహ్మణుఁడని
చిత్రగతి నా చెనసుమీకు మైత్రివోడమె
శ్రీనివాసదయావాసశ్రీనివాస !

తే,గీ. తత్వమారయ నేరకతగుహుమనుచు
ద్రవిడజనులు దెనుంగునుదప్పపట్టి
నాంధ్రమునలంకరించివిఖ్యాతిఁ గాంచఁ
త్యాగరాజు మొదలిసాటితమరెకలరు.

తే,గీ. తూర్పుపడమటికూరుపుల్ తూయనతిచ
మత్కృతులుపంపితిరిభవత్కృతములు
సరసవచనామృతముగ్రోలిసంతతమ్ము
దీవనలిడెదమాఁజిరంజీవులనుచు.

ఉ. దోఁపిడిమై మొగల్ ప్రభుఁజుఁడూలిచికోనలఁబొంచిపాదుశా
రేఁపఁగఁగొండయొల్కయనిత్రిప్పలఁగూల్చితదీయసైన్యముల్
ప్రాపిడెస్వీయభూమికిశివాజి, శివాజి; తదూర్జితోన్నతుల్
రూపకరూపకంబుగనిరూఢమొనర్చినకీర్తిగాంచితే.

ఉ. దిక్కటిసద్గుణంబుగనుదీనులఁబ్రోచుభవానియండమైఁ
జక్కనిఱేఁడుకూళులకుఁ, జాలనివేళనుఁలోఁగియుఁక్ మదిం
ద్రెక్కనుక్షాత్రధర్మమునుఁదెంపకమేల్పడిదేశమేలు నా
నిక్కపువస్తువారయఁగనింపదెసంతసమెట్టివారికిన్.

తే,గీ. నాతివిస్తరమును బూర్ణనీతివమ్ము
నాటకమీశివాజివిబుధులాదరింత్రు
పఠియుసర్వకళాశాల,మహితకీర్తి
వడసెడునదినిహ్యత్రప్రకటపఱచి.

M. R. Ry. SREEMAN D. KRISHNAMA CHARLU GARU,
President, Sarasa Vinodini Sabha, Bellary, writes—
* * * I have gone through your beautiful Drama "Sivaji" with pleasure. Your father might have told you that I have myself dramatised the History of Sivaji. Our plots have nothing in common between them except the historical portion. Your progress from a prose writer to a poet and from a Poet to a Dramatist is very gratifying. * * *

బ్రహ్మశ్రీ కోలాచలం-శ్రీనివాసరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

సీసమాలిక.

మహమదీయమతమహిమనుమహిలోనవ్యాపింపఁజేయఁగాఁబట్టుఁబట్టి
ఔరంగజేబనుయవనుఁడన్యమతంబునామావశిష్టతనలియఁజేయ
మహారాష్ట్రమహినేలుమహనీయుఁడుశివాజివానినిదండించివసుధలోన
హిందూమతంబునుబొందింపఁబనిఁబూనివెఱవారఁదురకలఁదఱిమిపట్టి
కోటలుగట్టించికొనకొకతూరినిపాదుషాసభకేగిపౌరుషంబుఁ
జూపఁదలంచినశూరులుయవనులుబట్టిరి,పట్టితోవానిఁజెఱను
బెట్టిరియారీతిఁబెనుకాలమరిగెనుదుదకొకదినమునఁదోయజాక్షి
పాదుషాపట్టితాఁబ్రద్యుమ్నద్యుతిఁగేరుచెలువంబుఁగలశివాజినివరించి
కళ్యాణమునుఁగోరఁగఁగలికియీపనినీకుఁగాదుగాద"నిపల్కఁగంబుకంఠి
కామునిములికికిఁగడువెఱగందుచుఁగడలేనిమోహంపుఁగడిమిఁజూప
వంచనమాటలవంచించిపంపెనుగానియన్యస్త్రీనిఁగలయఁడయ్యెఁ

విస్మృతిఁజెందిపిమ్మటనెవ్వరుఁగానూహించి భటులతోఁ బలికెను బ్రాహ్మణులకు
భోజనంబిడవలెనోజమీరఁగ వారిరప్పింపుఁడని చెప్పియొప్పగించి
ద్విజులను బిలిపించి తెలిపి రహస్యంబుగ గంపలో నాహారమంపినటుల
గొన్నితూరులు సేసి కుటిలవృత్తి వహించి పుత్రునితోఁ గూడఁ బుటికనుండి
కారాగృహము వీడి కడఁజనె నీవార్త పాదుషా విని మది భయముఁ బూని
భటులను బంపెను బటుబాహుబలయుతధీయుల శూరుల దిక్కు దిక్కు
నిటుకొన్ని దినములు చటులాహవక్రీడ సలుపుచు యవనులఁ జంపి తుదకు
దైవవశంబున దివికేగె నది విని పాదుషా పట్టి తాపంబుఁ జెంది
మూర్ఛిల్లి మఱి లేచి మునిఁగె దుఃఖాబ్ధి నిపుని సెవ్వనిఁ దానుబతిగఁ గోర
ననుమఱఁ బ్రతినపట్టినాఁ గనమిది యనియెవరెన్ని చెప్పినహితము గాను
మదినెంచక శివాజిమహిమలు గొనియాడి రేపగల్లిటులుండ దైవవశత
భటులొక శిశువును బట్టి తెచ్చిరి వాని శంభాజిసుతుఁడని సంభ్రమించి
వానిపోషణయందు వ్యసనంబు నేమఱిక న్నెగాఁ బ్రదుకుమవన్నె కెక్క
ననుకథ వంతయును వారమృదుపదవాక్యచమత్కృతివహిఁ కెనక్క
లాగున నక్షిం నిలాలితంబుగ వ్రాసి చదువు వారలకును జవులుఁ బుట్టఁ

గీ. జేసివాసిఁగనుచుఁ జెలిమి రెట్టింపఁగఁ
బొత్తమొకటినాకుఁ జిత్తమలరఁ
బంపఁజదివి నాదుభావంబుఁ దెలిపితి
నింగనుండియిడితివందనముల.

శ శి లే ఖ.

శివాజి, (నాటకము.)

మహారాష్ట్రప్రభువగు శివాజినిగుఱించి హిందూదేశచరిత్రములోనుండు కొన్నియంశములం బేర్చి శ్రీమాన్ పనప్పాకము శ్రీనివాసార్యకవివర్యుఁ డీనా

టకమును సంతరించెను. ఈబాలకవి యిదివఱకు కొన్ని వచనప్రబంధములు, కొన్ని పద్యకావ్యములను, వ్రాసి మనరాజధానిలోనుండు కవివర్యులచే సన్మానింపంబడియున్నారు. వచనరూపముగా వీరువ్రాసిన ఖేచరోల్లాసము, పద్యరూపముగ వ్రాయంబడిన సతీమణి వీరిపాండిత్యమును, కవననైపుణ్యమును జెప్పక చెప్పుచున్నవి. మఱి యిపుడు నాటకమును వ్రాసిరి. ఈనాటకముయొక్క రచనను బట్టిచూడఁగా శ్రీనివాసాచార్యులవారి కవనమునకు వన్నె హెచ్చుచున్నదని రసికులకు విశదమగుననుటకు సందియంబులేదు. వేయుమాటలేల, యీగ్రంథములను జూచునట్టిభాగ్యము మాకలవడినపుడు, మనయాంధ్రభాషకును, మనదేశమునకును మంచిదశవచ్చుచున్నదని నమ్మిహర్షించువారము. సింహము గర్భవాసమున సింగపుకొదమేగదా జన్మించును. అన్యథా సంభవించుట యీశ్వరసంకల్పమునకు విరుద్ధముకదా! కాఙ్గ్రెసు మహాసభ కగ్రాసనాధిపతిగనుండుటయును గవర్నరు జనరల్ గారిశాసన నిర్మాణసభకు మనరాజధాని తరపున మెంబరుగనుండుటయును, నవద్వీపములోనుండు పండితగోష్ఠిచే 'విద్యావినోది' యని ఘనతం గనుటయును, దగిన హానరబిల్ రాయబహద్దర్ శ్రీమాన్ పనప్పాకము అనంతాచార్యవర్య పుత్రరత్నమునకిట్టి భాషాభిమానము, పాండిత్యము, గలుగుట యబ్బురంబె. ఈనాటకమును మేము పలుమరు చదివి యానందించితిమి. కాళిదాసాది మహాకవులు వ్రాసిన గొప్పగ్రంథములను రసాభాసముచేసి, తర్జుమాజేయుటకంటె మన శ్రీనివాసాచార్యులవలె నూతన నాటకములను పాండిత్యముగలవారు వ్రాసి లోకోపకారులగుట శ్రేయము.

బ్రహ్మశ్రీ శృంగారకవి సర్వారాయఁడుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఉ. వ్రాసితిగద్యపద్యములఁ గ్రాలసతీమణి, మున్ను ఖేచరో
ల్లాసముగద్యపఙ్క్తివఱలంబొసఁగించితి, విష్ణునాటకం
బైసముకూరఁజేసితి శివాజిచరిత్రము, శ్రీనివాస! నీ
కేసరిచెప్పనొప్పు! నిఁకనిట్లితనర్పుమిసార్థకాఖ్యతోన్.

మ. సరలాలిత్యయుతార్థగౌరవయుతప్రక్రియోల్లాసకం
సంభాషాపటిమంబలంకరణశోభాప్రౌఢిమాధుర్యఁ
లిపలంవారసయుక్తియుంవొసఁగునీదివ్యచ్ఛివాజీచం
త్రపగుంగాన్యకుమారికాధరణపత్నప్రాయమైయుర్వరన్.

M. R. Ry. P. RAMA RAYANINGARU, M.A. OF KALAHASTI WRITES :—

I thank you for sending me a copy of your *Sivajee*. Accept my warmest congratulations once again, for having distinguished yourself as the author of an interesting work.

Like your *Sateemani*, your *Sivajee* is a desirable departure from the ordinary run of the Telugu Literary productions. In this, I believe we have for the first time, a Telugu Historical Play, worth the name. And I am very glad to say, you have done in every way ample justice to the play.

M. R. Ry. K. AIYAR OF MADRAS WRITES :—

I had the good fortune to go through your recently published drama viz., "*Sivajee*".
In poetic diction, your drama is far superior to your own *Sateemani*. The conduct of Sivajee is highly acceptable and that of Neesa, the daughter of Aurangazeeb, admirable. On the whole your drama may be considered as a success. Please accept this stanza as a poor but sincere tribute to your merits.

ఉ. చేకొనవస్తుమాఁకవిశేఖరచిత్తమలర్పగో్త్రన
పాకమునందుఁజిత్రవితతప్రాయముఁగనేర్పుబద్ధయూపన